## మార్కండేయ ఆలయంలో రుద్రాభిషేకం

బోథ్, జూన్ 19 : మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించారు. మృగశిరకార్తె ప్రవేశించిన వరుణ దేవుడు కరుణించకపోవడంతో ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని పరమ శివుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రైతులు రసీదులు తీసుకోవాలి



విత్తన దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో విశ్వామిత్ర, ఏఈవోలు

బోథ్, జూన్ 19: విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి వెండి విశ్వామిత్ర సూచించారు. మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలు సోమవారం ఆయన తనిఖీ చేశారు. పత్తి, సోయా, కంది విత్తనాల శాంపిళ్లు సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ అనుమతి లేని విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో వ్యవసాయ విస్తరణాధికారులు వాజీద్, సంతోష్‌కుమార్, శ్యాం పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బోథ్, జూన్ 19: మండలంలోని కేశవ్‌గూడకు చెందిన కోవ భీంరావ్‌కు రూ.38 వేలు, కుచులాపూర్‌కు చెందిన చిన్నయ్యకు రూ.28 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరయ్యాయి. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుల శ్రీనివాస్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, నాయకులు బీ శ్రీధర్‌రెడ్డి, శంకర్, విజయ్, చంద్రమోహన్, మహిపాల్, అల్లకొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

పట్నాపూర్ గ్రామానికి చెందిన ఐకేపీ సీఏ మడావి శ్రీనివాస్ తల్లి మారుబాయి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ జుగదిరావ్, న్యాయవాది పంద్రం శంకర్, మహిపాల్, చంద్రమోహన్, భీముడు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 19 : సిరికొండ మండలం నేరడిగొండ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి వినయ్‌ని తొలగించాలని సర్పంచ్ జగన్, వార్డు సభ్యులు సోమవారం తహసీల్ కార్యాలయంలో ఎంపీడీవో సురేశ్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని పేర్కొన్నారు.

## చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం



మత్తడి కుడి కాలువ పనులను పరిశీలిస్తున్న డీఈ శ్రీనివాసరావ్

తాంసి, జూన్ 19 : మండలంలోని వడ్డాడి మత్తడి ప్రాజెక్టు కుడి కాల్వతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని డీఈ శ్రీనివాసరావు అన్నారు. వడ్డాడి గ్రామంలోని కుడి కాలువ పైపులైన్ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రూ.7.34 కోట్లతో 9 కిలో మీటర్ల మేర పైపులైన్ వేసినట్లు తెలిపారు. మండలంలోని హస్నాపూర్, పొన్నారి, తలమడుగు మండలంలోని ఖోడద్, ఆదిలాబాద్ రూరల్ మండలం పొచ్చర గ్రామాల్లో 1200 ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మత్తడి ప్రాజెక్టు ఏఈ హరీశ్, మండల వ్యవసాయాధికారి రవీందర్ పాల్గొన్నారు.



బోథ్ : పంచాయతీ ఆవరణలో మొక్క నాటుతున్న సర్పంచ్ సురేందర్‌యాదవ్



బజార్‌హత్నూర్: మొక్కలు నాటుతున్న అధికారులు



ఇచ్చోడ: మొక్కలు పంపిణీ చేస్తున్న ఎస్ఐ, ప్రజాప్రతినిధులు

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్
- ఘనంగా హరితోత్సవం



బోథ్ : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, జూన్ 19 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన హరితోత్సవంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంతో వేసవిలోనూ పచ్చదనం కనిపిస్తుందన్నారు. భావితరాల కోసం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఏపీవో జగ్దేరావు, బోథ్ రేంజ్ అధికారి ప్రణయ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు. బోథ్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ సురేందర్‌యాదవ్ మొక్కలు నాటారు.

### సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

బజార్‌హత్నూర్, జూన్ 19 : ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీవో మహేందర్‌రెడ్డి అన్నారు. హరితోత్సవంలో భాగంగా మండలంలోని దేగామ, జాతర్ల, బజార్‌హత్నూర్, భూతాయి, గిర్నూర్, పిప్పిరి గ్రామాల్లో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లావణ్య, లక్ష్మణ్, అనిత, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు సునీల్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, శంకర్, నవనీత, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఇచ్చోడ మండలంలో..

ఇచ్చోడ, జూన్ 19: మండల కేంద్రంతో పాటు ముక్రా(కే), దాబా, మల్లపూర్, గేర్జం, కోకస్మన్నూర్, సిరిచెల్మ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు మొక్కలు నాటారు. మండల కేంద్రంలో ఎస్ఐ శ్రీకాంత్, రిమ్స్ ఎండీ క్రాంతికుమార్, ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఈవో సూర్యప్రకాశ్, ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, సర్పంచ్‌లు మీనాక్షి, విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

### సిరికొండలో..

సిరికొండతో పాటు సుంకిడి, రాయిగూడ, పొన్న, సోంపెల్లి, రిమ్మ గ్రామాల్లో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటారు. రాయిగూడలో తహసీల్దార్ వర్ణ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జాదవ్ అనిత, అనిల్, లక్ష్మి, జయబాయి, గంగారాం, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, నర్మదా, సెక్షన్ ఆఫీసర్ గీరయ్య, ఎంపీడీవో సురేశ్ పాల్గొన్నారు.

భీంపూర్, జూన్ 19 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సోమవారం హరితోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, వైస్‌ఎంపీపీ గడ్డం లస్మన్న , ఎస్ఐ రాధిక, సర్పంచ్‌లు మడావి లింబాజీ, జీ స్వాతిక, బక్కి లలిత, గొల్లి రమాబాయి, బాదర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

తాంసి, జూన్ 19 : మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని సర్పంచ్ అండె అశోక్ అన్నారు. పొన్నారి గ్రామంలో నాయకులతో కలిసి మొక్కలు నాటారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు స్వప్న రత్నాప్రకాశ్, సదానందం, వెంకన్న, భరత్, తూర్పుబాయి, జ్యోతి, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు రఘు, నరేందర్, ఎల్లన్న పాల్గొన్నారు.



ఇచ్చోడ: మొక్క నాటుతున్న ఎంపీడీవో సురేశ్



భీంపూర్: మొక్క నాటుతున్న సర్పంచ్, ఎస్ఐ



తాంసి: పొన్నారిలో మొక్కకు నీరు పోస్తున్న సర్పంచ్ అశోక్

## మరిన్ని రచనలు రావాలి

భీంపూర్, జూన్ 19 : ఆదిలాబాద్ జిల్లాలో విభిన్న సంస్కృతీ సంప్రదాయాలు, వివిధ జీవనోపాదులు ఉన్నాయని అన్నింటి గురించి మరిన్ని మంచి రచనలు రావాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు బాలసాని నారాయణ గౌడ్ ఆకాంక్షించారు. ఆదిలాబాద్‌లో ఆదివారం రాత్రి కవులు, రచయితలు సమావేశమయ్యారు. నెలలో కనీసంగా ఒకసారి సమావేశాలు నిర్వహించి కథ, నవల, కవిత, వ్యాసం అంశాల గురించి మాట్లాడుకోవచ్చని, ఇవి కొత్త రచయితలు , సీనియర్లకు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ప్రముఖ కథా రచయిత బి.మురళీధర్ కథ వెనుకకు నడుస్తున్న మనిషి ..బతుకమ్మలో రావడం అభినందనీయమన్నారు. సమావేశంలో ప్రముఖ కవులు, రచయితలు సామల రాజవర్ధన్, సుమన్పతి రెడ్డి, మన్నె ఎలియా, చిందం ఆశన్న, అరుణ, పద్యకవి నేరెళ్ల రంగాచార్య, వేణుగోపాల్‌రెడ్డి, చిందం ఆశన్న, బ్రహ్మశ్రీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కవులు, రచయితలు

## ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి



ఓటరు జాబితాను పరిశీలిస్తున్న తహసీల్దార్ వర్ణ

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 19: 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సిరికొండ తహసీల్దార్ వర్ణ అన్నారు. సోమవారం మండలంలోని సిరికొండ, రాయిగూడ, సుంకిడి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోవాలని సూచించారు. కొత్తగా వివాహం చేసుకున్న యువతి పేరు బీపీఎం వద్ద ఆధార్ కార్డుతో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ విలాస్, అంగన్‌వాడీ టీచర్లు రాణి పాల్గొన్నారు.